
# అతడు




క్రేన్ కథోత్సవం – 2006 కథల పోటీలో
ప్రథమ బహుమతి పొందిన కథ

కాశీభట్ల శశికాంత్

ఎదురుగుండా సముద్రం కెరటాలతో ఒడ్డును ఢీకొంటోంది. బీచ్ అంతా పెద్దలు, పిల్లలతో నిండిపోయింది. అందరూ పెద్దగా మాట్లాడుకుంటూ సరదాగా ఉన్నారు. సముద్రపు విశాలత్వం ముందు పెద్దలు కూడా పిల్లలయిపోయారు. ప్రపంచం అంతా ఆనందంగా ఏ చీకూ చింతా లేనట్టుగా ఉంది. బహుశా అక్కడున్న వాళ్ళల్లో నేనొక్కడినే కష్టాలలో ఉన్నానేమో, నాకులేని సంతోషాన్ని అనుభవిస్తున్న ప్రపంచం మీద కోపంగా ఉంది. బాధగా కూడా ఉంది. కొద్దిగా పైపైన ఉండే చిన్న బాధ కాదు అది. లోపల్నుంచి తన్నుకుని వచ్చే అంతులేని బాధ. కాలం తప్ప మరేదీ తీర్చలేని బాధ.

భవిష్యత్తుని గురించి ఎన్ని కలలు కన్నాను. అంతా తలక్రిందులైంది. నా జీవితంలో వారంక్రితం దాకా అన్నీ సవ్యంగానే జరిగాయి. చదువు, ఉద్యోగం నేను కోరుకున్నట్టే వచ్చాయి. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే పరిచయమయింది రాధ. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఆమె ప్రేమకోసం ఎంతగానో తపించాను. ఆమె నాకు దక్కుతుందో లేదోనని బెంగపడ్డాను. కానీ నా అదృష్టం ఫలించి, ఆమె కూడా నన్ను ఇష్ట పడటం, పెద్దవాళ్ళు అంగీకరించడంతో మా పెళ్ళికి వేరే అడ్డంకి ఏమీ లేదనుకున్నాను. నా అంత అదృష్టవంతుడు లేడనుకున్నాను. కానీ అనుకున్నదొకటి జరిగింది వేరొకటి. అన్నీ సవ్యంగా జరిగి ఉంటే ఈ సమయానికి పెళ్ళి పీటల మీద ఉండవలసిన వాళ్ళం నేను ఇలా దిగులుగా సముద్రం ఒడ్డున, రాధ హాస్పిటల్ బెడ్ మీద. విధి వైపరీత్యం అంటే ఇదేనేమో.

## మాట పదిలం

కూసేదయినా
రాసేదయినా
తెలంగాణయాసే అయినా
అది – పలుకుబడుల
భాషగా వుండాలి !

శ్రుతి మించితే
మతి దప్పినట్లే
మతి దప్పితే
అధోగతే !
'అతి సర్వత్ర వర్జయేత్'
అర్థం చేసుకో !

పాత,రోతనీ
కొత్త రొంపిలో పడకు
కొత్తలో కూడ చెత్తుంది
పాతలో కూడ 'చి'త్తుంది
'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్'
సుకవి వాక్యం తెలియదా ?

మాట తూటావంటిది
ఎదిరి గుండెకే కాదు
తిరిగొచ్చి
ఎదురు గుండెకూ తాకచ్చు,
'ఆడది కాలు జారద్దు –
మగాడు నోరు జారద్దు'
మాట పదిలం సుమా !

– దూడం నాంపల్లి

చాలా మందికి నేనున్న పరిస్థితులలో వచ్చే అర్థం లేని ఆలోచన, ఆ వారం రోజుల వ్యవధిలో ఎన్నో సార్లు వచ్చి పలకరించిన ఆలోచన ఆ సమయంలో మళ్ళీ వచ్చింది. అలా జరగకపోయి ఉంటే ఎంత బాగుండును అని. ఎంత మూర్ఖపు ఆలోచన. అలా జరిగాక జరగకపోయి ఉంటే అనుకోవడం ఏమిటి? ఆ సంఘటన జరిగి వారం రోజులు గడిచినా ఇంకా ఇపుడే జరిగినట్టుగా అని పిస్తోంది.

మా మేరేజ్‌కి వారం రోజుల ముందు మా కొలీగ్ ఒకతని సిస్టర్ మేరేజ్ ఉంది. ఆ పెళ్ళికి నేను, రాధ కలిసి వెళ్ళాలని నా కోరిక. ఆమె ఆ పెళ్ళికి రావడానికి ఇష్ట పడలేదు. నా బలవంతం మీద బలల్దేరింది.

ఒక వీధిలోంచి మా స్కూటర్ వెళుతుండగా, ఎదురుగుండా వేగంగా వస్తున్న ఆటో, ఆగి ఉన్న లారీని నిర్లక్ష్యంగా క్రాస్ చేసి మీదకు వచ్చింది. ఆ సమయానికి తల వెనక్కి తిప్పి రాధతో మాట్లాడుతున్న నేను ఆటో శబ్దానికి ఖంగారుగా తల ముందుకి తిప్పాను. అప్పటికే ఆటో చాలా దగ్గరికి వచ్చేసింది. నాకు కానీ, ఆటో డ్రైవర్‌కి కానీ వేగాన్ని కంట్రోల్ చేసే అవకాశం లేకపోయింది. ఆటో స్కూటర్‌ని బలంగా ఢీకొంది. నేను, రాధ విసురుగా కింద పడ్డాం. తలకి దెబ్బ తగలడంతో నాకు వెంటనే స్పృహ తప్పింది.

స్పృహ వచ్చేసరికి హాస్పటల్‌లో ఉన్నాను. తలకి తగిలిన దెబ్బ తప్పమిగతావన్నీ చిన్న చిన్న దెబ్బలే. నేను లేచి రాధ పరిస్థితిని గురించి అడిగితే కోలుకుంటోంది అని మాత్రమే చెప్పారు. తర్వాత తెలిసింది, స్కూటర్ మీద నుంచి పడ్డప్పుడు రాధ కాళ్ళకి రోడ్డు ప్రక్కన ఉన్న సిమెంటు దిమ్మలు బలంగా తగలడంతో ఆమె కాళ్ళు స్పర్శజ్ఞానం కోల్పోయాయని, ఆమె శాశ్వతంగా కుంటిదై పోయిందని.

నాకు భవిష్యత్తు అంతా చీకటి మయమైపోయినట్టుగా అనిపించింది. అందాల రాధ, నా కలల రాణి ఇప్పుడు అవిటిది. ఆనందంగా సాగుతున్న నా జీవితాన్ని చూడలేక ఎవరో శాపం ఇచ్చినట్టు అనిపించింది. సంతోషంగా ఉన్న వాళ్ళను చూస్తుంటే ఉక్రోషంగా ఉంది. సాధ్యమైనంత వరకు తెలుసున్న వాళ్ళకు దూరంగా మసులు తున్నాను. జరిగిన నష్టం, వచ్చిన కష్టం కన్నా వాటిని అంటుకుని వచ్చే సానుభూతిని భరించడం మరింత కష్టం.

ఎంతసేపు అలా బీచ్‌లో కూర్చుని ఉన్నానో తెలియదు. అతని రాకను గమనించనే లేదు. ఎప్పటిలాగే చడీ చప్పుడు లేకుండా వచ్చి నెమ్మదిగా అన్నాడు.

"పాపం రాధకి అంత కష్టం వచ్చింది కదా. నువ్వు ఇలా దూర దూరంగా తిరిగే కన్నా, ఆమె దగ్గరే కూర్చుని ధైర్యం చెబితే బాగుంటుంది. ఇటువంటి సమయంలో అందరికన్నా నీ తోడు ఆమెకు ఎక్కువ ఓదార్పుని ఇస్తుంది".

"నాకు తెలుసు, కానీ ఆమెను అలా చూస్తూ తట్టుకునే శక్తి నాకు లేదు. నా బాధతోనే మనసు పూర్తిగా తడిసిపోయింది. ఆమె బాధను ఇంకించుకునే శక్తి దానికి లేదు. అటువంటప్పుడు ఆమెకు నేనేం ధైర్యం చెప్పగలను. నాకు ఇప్పుడు ఒంటరిగా గడపాలనుంది" అన్నాను.

"కానీ ఇలా ఎంతకాలం. ఏనాటికైనా నువ్వు ఆమెకు తోడుగా నిలవ వలిసిందే కదా" అన్నాడు.

ఏ విషయం అతను ఎత్తుతాడని నేను

భయపడుతున్నానో అది కాస్తా అడిగేసాడు. దీనికి నేను సమాధానం చెప్పాలి. తప్పదు, ఇతనికే కాదు చాలామందికి చెప్పాల్సి రావచ్చు. మౌనంగా దాటవేసే విషయం కాదిది. నా అభిప్రాయాన్ని స్థిరంగా చెప్పాలి. నిర్మొహ మాటంగా చెప్పాలి. అది ఇతనితోనే మొదలు పెట్టాలి. ఇతనికి సమాధానం చెప్పగలిగితే లోకానికి చెప్పగలను.

"నేను ఆమెకు తోడుగా నిలబడలేను. నాకు అంత శక్తి లేదు" అన్నాను.

"అదేమిటి? ఆమెను ఎంతగానో ప్రేమించావు. ఆమె కోసం తపించావు. పెళ్ళి కూడా కుదిరింది. ఇప్పుడు, ఈ స్థితిలో ఆమెను వదిలేస్తే ఆమె జీవితంఏమవుతుంది?"

"అలా అని ఒక అవిటిదానిని భార్యగా చేసుకోలేను. ఇంక ఆమె జీవితం అంటావా ఎవరి ఖర్మకు ఎవరు బాధ్యులు?" అన్నాను. ప్రయత్న పూర్వకంగా మాట్లాడటంతో మాటలలో అదోలాంటి కర్కశత్వం వచ్చింది. నాకే అసహ్యం వేసేంత కర్క శత్వం.

"ఎంత దారుణంగా మాట్లాడు తున్నావు. రానంటున్న ఆమెను బలవంతంగా తీసుకువెళ్ళావు. నిర్లక్ష్యంగా స్కూటర్ నడిపి ఏక్సిడెంట్ చేసావు. కారకుడివి నువ్వే ఆమె బాధ్యత తీసుకోనంటున్నావు. నీ చర్యకి లోకం హర్షించదు".

"అదంతా నీ భ్రమ. నువ్వు ఎంత మంచిపని చేసినా విమ ర్శించేవాళ్ళు ఉంటారు, ఎంత చెడ్డపని చేసినా సమర్ధించే వాళ్ళు ఉంటారు. కావాలంటే ఎంత అవకతవక వ్యాఖ్య అయినా సరే చేసి చూడు. కొంత ప్రపంచ మైనా నిన్ను తప్పకుండా సమర్థిస్తుంది. అటు వంటి లోకం గురించి ఆలో చించే ఓపిక నాకు లేదు" అన్నాను.


"ఒకవేళ ఇదే ప్రమాదం మీ పెళ్ళయిన తరువాత జరిగి, ఆమె పరిస్థితి ఇలాగే అయితే అప్పుడు కూడా ఇలాగే అని ఉండే వాడివా?"

"నీది అర్థం లేని వాదన. జరగని పెళ్ళి గురించి ఆలోచన అనవసరం. నీ ఉద్దేశ్యం నాకు తెలుసు. నేను ఆ కాళ్ళు లేని దానిని పెళ్ళి చేసుకుని, ఆమెను చక్రాల కుర్చీలో కూర్చోబెట్టుకుని, వెనక నుంచి తోస్తూ దిగులుగా, నిస్సా రంగా జీవితాన్ని గడుపుతుంటే, నీకూ నీలాంటి వాళ్ళకు తృప్తిగా ఉంటుంది. నన్ను అప్పుడు త్యాగధనుడు, ఉత్తముడు అంటారు. మీరిచ్చే పనికిమాలిన బిరుదుల కోసం నేను, నా జీవితంలోని ఆనందాన్ని దూరం చేసుకుని మోడులా మిగిలిపోవాలి. అంతేకదా. అది ఎన్నటికీ జరగదు. ఇది నా జీవితం. నేను కోరు కున్నట్టుగానే జీవిస్తాను కానీ మీరు ఆశించినట్టుగా కాదు". ఖచ్చితంగా చెప్పాను.

"జరిగిన ఘోరంలో నీ పాత్రకు బాధ్యత వహించడంలోని గొప్పతనం, కావల్సిన వ్యక్తి కోసం కొన్ని ఆనందాలని వదులుకోవ డంలోని తృప్తి నీకు ఎన్నటికీ అర్థం కావు. అది కోల్పోవడం అవదు" అంటూ నాకు నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తున్నాడు. కానీ నేను వినిపించు కోలేదు. అతనితో వాదన అన వసరం. సంభాషణని తుంచడం కోసం అక్కడి నుంచి లేచి వచ్చేసాను.

* * *

ఆఫీసు పనిమీద బాంబేలో నెల రోజులు ఉండి తిరిగి రాగానే తెలిసింది ఆనంద రావు గుండెపోటుతో మరణించారని. ఎంత




ఘోరం జరిగిపోయింది. ఆయనకి ఏభై ఏళ్ళు కూడా ఉండవు. బాగా ఆస్థిపరుడు. ధర్మాత్ముడు. నాకు ఆప్తుడు. ఆయన పోయిన విషయం ఇంత ఆలస్యంగా తెలుసుకున్నందుకు చాలా బాధగా అనిపించింది. అప్పటికే ఆయన పోయి రెండు వారాలు గడిచిపోయింది వారి కుటుంబంలోని అందరూ నాకు బాగా తెలుసున్నవారే.

ఆనందరావుగారి ఇంటికి వెళ్ళాను. ఆయన భార్య సరోజగారిని ఆ స్థితిలో చూస్తే చాలా బాధగా అనిపించింది. కొద్దిసేపు మాట్లాడి వచ్చేసాను.ఆయన ఎందరికో ఎన్నో సహాయాలు చేసాడు. కొంతమందికి నోటు లేకుండా అప్పులు కూడా ఇచ్చాడు. ఎవరికి ఎంత ఇచ్చారో ఆ వివరాలు ఎక్కడైనా రాసాడో లేదో కానీ ఈవిడకు మాత్రం తెలియదట. ఒకవేళ తెలిసి అడిగినా ఏం లాభం? నోటు మీద ఇచ్చిన అప్పులే సరిగా వసూలు అవ్వని ఈ రోజులలో నోటి మాట మీద ఇచ్చిన అప్పులు ఏం వసూలు అవుతాయి?

సరోజగారితో మాట్లాడి వస్తుండగా అతను తగిలాడు. "నువ్వు ఆనందరావుగారి దగ్గర తీసుకున్న పాతికవేల సంగతి ఏం చేసావు"? అని అడిగాడు.

"తప్పకుండా తీరు స్తాను. అందరిలా ఎగ్గొడతానను కున్నావా? నోటు అక్కరలేదని ఆయనే అన్నాడు కాబట్టి రాయలేదు. అది లేకపోయినా నా బాధ్యత నాకు తెలుసు. నువ్వు చెప్పక్కరలేదు" విసురుగా అన్నాను.

"మరి ఆ మాటే సరోజ గారితో అనలేకపోయావా? ఆయన దగ్గర పాతికవేలు తీసు కున్నాను. త్వరలో తీరుస్తాను అని."

"ప్రస్తుతం నా దగ్గర అంత డబ్బు లేదు. అప్పు తీర్చ డానికి రెండు మూడు నెలల టైం పడుతుంది. ఈలోగా ఉత్తుత్తి మాటలెందుకు? ఏకంగా డబ్బు అందినపుడు ఇచ్చేస్తే సరి పోదూ."

"నేననేది తీర్చడం

గురించి కాదు. ఇచ్చినాయన పోయాడు కాబట్టి డబ్బు తీసు కున్నట్టుగా ఆమె దగ్గర అనడం మంచి పద్ధతి. కానీ అలా కమిట్ అవడం నీకిష్టం లేదు. ఇలా గుట్టుగా ఉండటం నీకు చాలా సౌలభ్యంగా ఉంటుంది. తీర్చడం, వాయిదా వెయ్యడం లేదా వాయిదా మాత్రమే వేస్తున్నాను అనే సంతృప్తితో ఎగవెయ్యడం. ఇలా అన్ని ఆప్షన్స్ నీ చేతిలోనే ఉంటాయి. ఇప్పుడంటే నీ దగ్గర డబ్బులేదు. అది ఉన్నప్పుడు ఇంతకన్నా ముఖ్యమైన ఖర్చు గుర్తుకు వస్తుంది. అప్పు తీర్చడం వాయిదా పడుతుంది. చట్ట ప్రకారం, రాసుకున్న నోటే మూడేళ్ళలో కాల దోషం పడుతుంటే, ఆనందరావుగారి మీద ప్రస్తుతం నీకున్న గౌరవం ఆధారంగానూ, ఆకుటుంబంతో ఉన్న అనుబంధం ఆధారం గానూ ఈ అప్పు తీర్చాలి అని నువ్వు తీసుకున్న నిర్ణయానికి కాలదోషం పట్టడానికి ఎక్కువ కాలం అవసరం లేదు" అన్నాడు.

అతనెప్పుడూ ఇంతే ఎప్పుడూ నాకు వ్యతిరేకంగానే మాట్లాడుతూ ఉంటాడు. నేను డబ్బు ఇవ్వాల్సిన చోట ఎక్కడ ఎగవేస్తానో అని ఒకటే అనుమానపడతాడు. అదే నాకు డబ్బు ఇవ్వాల్సిన వాళ్ళు ఎగవేస్తే మాత్రం వాళ్ళనే సమర్థిస్తాడు.

"మరి నారాయణని సమర్థించేటప్పుడు ఈ నీతులు ఏమయ్యాయి?" అని అతన్ని నిలదీసాను.

నారాయణ నా స్నేహితుడు. కొన్నేళ్ళ క్రితం వ్యాపార అవసరం కోసం వడ్డీకి నా దగ్గర ఏభై వేలు అప్పు తీసుకున్నాడు. కొంత కాలం వడ్డీ బాగానే చెల్లించాడు. ఆ తరువాత అతని వ్యాపారం అంతబాగా జరగట్లేదని తెలిసి, నా బాకీ మొత్తం వెంటనే తీర్చేయాలని అడిగాను. త్వరలో తీరుస్తాను అంటాడే కానీ ఎప్పుడు తీరుస్తాడో చెప్పడు. అతని గురించి చాలా మంది బాకీవాళ్ళు తిరుగుతున్నారని తెలిసి భయం వేసింది. ఇంక నాడబ్బు వసూలవదేమోననిపించింది. వాడి మీద కేకలు వేసాను. నా అప్పు వెంటనే తీర్చాలని కూర్చు న్నాను. ఎంత గొడవ చేసినా అతనిది ఒకటే మాట.

"నేను ప్రస్తుతం నీ అప్పు తీర్చే పరిస్థితులలో లేను, అవకాశం వచ్చినప్పుడు తప్పక తీరుస్తాను" అంటాడు.

నాకు ఒళ్ళు మండి, నా అప్పు వెంటనే తీర్చకపోతే నీ సంగతి తేలుస్తాను అని వాడి మీద కేకలు వేసాను. అప్పట్లో అతను నారాయణనే సమర్థించాడు. అతని పరిస్థితి చూస్తున్నావు కదా. నువ్వు ఎంత ఒత్తిడి తెచ్చినా ఏం చేయగలడు పాపం" అన్నాడు.

"అప్పట్లో అతనిని సమర్థించానంటే కారణం ఉంది. అతను కావాలని నీ డబ్బు ఎగవెయ్యలేదు. వ్యాపారంలో నష్టం వస్తే అతనేం చేస్తాడు. డబ్బు ఎక్కడినుంచి తెచ్చి ఇస్తాడు" అన్నాడు ఇప్పుడు.

"నేను అతని వ్యాపారంలో భాగస్వామిని కాను అతనికి వచ్చిన నష్టాలలో భాగం పంచుకోవడానికి. వడ్డీకి అప్పు ఇచ్చిన వాడిని. ఒకవేళ అతనికి వ్యాపారంలో బాగా లాభాలు వస్తే నాకేమైనా ఒరగబెడతాడా? అటువంటపుడు నష్టాలు వచ్చినప్పుడు నేనెందుకు నా డబ్బుని త్యాగం చెయ్యాలి. ఇంక డబ్బు ఎక్కడనుంచి తెచ్చి తీరుస్తాడు అంటావా అది అతని తలనొప్పి. అతని తిప్పలేవో అతను పడాలి" అన్నాను ఆవేశంగా. ఎప్పటిలాగే అతనికి నామాటలు రుచించలేదు. 'నీది అర్థం లేని వాదన' అని తప్పించుకున్నాడు.

అతని ప్రవర్తన ఒకోసారి వింతగానూ, అసహజంగానూ ఉంటూ ఉంటుంది. ఒకసారి నాకు తెలిసినతను, వాళ్ళ ఫ్యాక్టరీలో ఫైర్ ఏక్సిడెంట్ జరిగి ఒళ్ళంతా కాలి తీవ్ర గాయాలతో హాస్పటల్‌లో ఉన్నాడు. అతనికి ఆ ఏక్సిడెంట్ జరగడానికి కొన్ని నెలల ముందే వివాహం జరిగింది. అతని తల్లిదండ్రులు, భార్య కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆ సమయంలో 'అతను త్వరగా పోతే బాగుండును' అన్నాడు. నేను నిర్ఘాంతపోయాను. అతని మాట ఎవరికీ వినబడకపోయి ఉండవచ్చు. కానీ ఎంత దారుణంగా మాట్లాడాడు. అసలు అలా ఎలా అనగలిగాడు. మనిషి అన్నవాడు ఎవడైనా అలా అనుకోగలడా అనిపించింది. అతనంటే అసహ్యం వేసింది.

"అతనిని ఆ స్థితిలో చూడలేకపోతున్నాను. అంత బాధపడుతూ బ్రతికే కన్నా పోతే బాగుండును అన్నాను అంతే" అని బయటకు వచ్చిన తర్వాత వివరణ ఇచ్చాడు కానీ నాకు అతనితో మాట్లాడాలని అనిపించక అప్పటికి మౌనంగా ఉండిపోయాను.

* * *

అలాగే నెలలు, సంవత్సరాలు దొర్లిపోయాయి. అతనితో నా స్నేహం వయస్సెంతో నాకే తెలియదు. అసలు దానిని స్నేహం అంటారో, సహజీవనం అంటారో కూడా తెలియదు. అతని వలన నేను సుఖ పడింది కానీ, లాభపడింది కానీ లేదు. నేను చేసిన మంచి పనులను గుర్తించేవాడు కాదు కానీ, పొరపాటున ఎవరికైనా నా వల్ల ఇబ్బంది కలిగితే మాత్రం సాధించి చంపేవాడు. ఒకో సారి నేను

## హైకూలు

వర్షాకాలారంభం
గుడిశె కప్పు మారుస్తుంటే
ఎలుకల కీచు శబ్దాలు...

తుఫాను హోరు
ఇల్లు మారుతున్నాం
పిచుకగూడుతో సహా

నడివేసవి
వేపచెట్టు నీడలో
పశువులు... సీతాకోకలు.....

చలి సాయంత్రం
విరహబాధతో తిరిగొస్తుంటే
దారిలో కప్పల మైథునం

నిద్రలో లేచి పిల్లాడు
ఆబగా అమ్మ రొమ్ముందుకొని
నిద్రలోకి....

\- పి. శ్రీనివాసగౌడ్

రాజీపడక తప్పేది కాదు. ఒకటా, రెండా ఎన్నో సంఘటనలు, అతనితో పడీపడీ ప్రాణం విసిగిపోయింది. అతని పోరు పడలేక తెలివిగా వదుల్చుకున్నవాళ్ళు సుఖపడ్డారు. కానీ నాకు ఆ నేర్పు లేదు. కొన్నిసార్లు చిరాకు వచ్చి కసిరినా పోలేదు. అతను అంత తేలిగ్గా పోడు. ఒకోసారి అయితే అతన్ని పీక పిసికి చంపాలనిపించేది. కానీ నిగ్రహించుకునేవాడిని. ప్రశాంతంగా ఆలోచిస్తే అతనితో తప్ప విడిగా జీవించడం నాకు రాదేమో అనిపించేది.

చూస్తూ ఉండగానే సంవత్సరాలు గడిచిపోయి, జీవితం చరమాంకంలోకి ప్రవేశించింది. మృత్యుభయం నీడలా వెంటాడసాగింది.

"ఆ పిల్లలని చూసావా, ఎంత అదృష్టవంతులో, జీవిత ప్రాధమిక దశలో ఉన్నారు. నేను చివరి దశకు చేరుకున్నాను. రేపో మాపో నేను పోతాను. కానీ వాళ్ళకు అదేం పట్టదు. వాళ్ళ ఆనందానికి నా మృత్యువు చిన్న విరామం అవుతుంది అంతే. తరువాత రోజు నుంచి మళ్ళీ మామూలే. నేను లేకపోయినా ఈ నవ్వులు, పువ్వులు ఇలాగే ఉంటాయి" విచారంగా అన్నాను.

"దానిదేముంది ఈ పరిస్థితిని అందరూ ఎప్పుడో ఒకప్పుడు ఎదుర్కోవలసిందే. నువ్వు మాత్రం ఎన్ని మరణాలని ఉదాశీనంగా చూడలేదు. నీదీ అంతే. దిగిపోయిన ప్రయాణికుడి గురించి రైల్లోని వాళ్ళు ఎంత సమయాన్ని కేటాయించగలరు చెప్పు" అన్నాడు నిర్లిప్తంగా. అతనికి మరణమంటే భయం లేదు. మనం ఈ లోకంలో ఉండటానికి భయపడే పరిస్థితులు ఎదురవ్వ వచ్చేమో కానీ, లేక పోవడానికి భయమెందుకు అంటాడు.

నన్ను విమర్శించడం తప్ప అతను ఎప్పుడూ నా గురించి ఒక్క మంచి మాట కూడా అని ఉండలేదు. అతనికి నాపై ఉన్న అభిప్రాయం తెలుసుకోవాలనిపించింది. ఇప్పటికి కూడా తెలుసుకోలేకపోతే, ఇకముందు దానికి అవకాశం కూడా ఉండకపోవచ్చు.

"ఇంత కాలంగా నాతోనే ఉన్నావు నన్ను గమనిస్తూనే ఉన్నావుకదా. నీ ఉద్దేశ్యంలో నేను మంచివాడినా? చెడ్డవాడినా?" అని అడిగాను ఆత్రుతగా.

అతను చాలాసేపు మౌనంగా ఉండిపోయాడు. "మంచి చెడ్డలు నిర్ణయించడానికి నేనెవర్ని" అన్నాడు చివరికి. నాకు ఒళ్ళు మండింది.

"నీకు నచ్చని ఏ పని చేసినా ఇది తప్పు, ఇలా చెయ్యవద్దు అని మొదలుపెడతావు, ఇప్పుడేమో మంచి, చెడ్డలు నిర్ణయించలేనంటున్నావు. అసలు విషయం ఏమిటంటే నన్ను మెచ్చుకోవడం నీకు ఇష్టం లేదు. నీ మీద నాకు చాలాసార్లు కోపం వచ్చింది. నిన్ను తరిమెయ్యాలనిపించింది. చంపాలనిపించింది. కానీ నిన్ను వదుల్చుకోలేదు. దీనిన బట్టి అయినా నా మంచినతనాన్ని అర్థం చేసుకోలేవా?" అన్నాను.

"అది నా కోసం కాదు, నీ కోసమే. నన్ను వదుల్చుకోకపోవడమే నిన్ను మనిషిగా మిగిల్చింది" అన్నాడు.

## ప్రతిభకు స్వాగతం

మీలో ఉన్న సృజనాత్మక ఆలోచనలకు, మీరు వేసిన చిత్రాలకు, మీకు అద్దిన వేషాలకు, మీరు రాసిన వ్యాసాలకు, మీరు చెప్పే మాటలకు బహుమతులు వస్తే ఆ వివరాలు చినుకుకు పంపండి. ఉత్తమమైన వాటికి పారితోషికం.



ప్రపంచ ఇంద్రజాల దినోత్సవం సందర్భంగా భీమవరంలో సాహితీవేత్త గాదిరాజు రంగరాజును సత్కరిస్తున్న ప్రముఖ సినీ హాస్యనటుడు సుదర్శన్, ప్రముఖ ఇంద్రజాలికుడు బోస్, మేజిక్ మురళి, పాలకోడేరు జెడ్.పి.టి.సి. మైనర్, ఎ.పి.యస్.ఆర్.టి.సి మేనేజర్ సుధాకర్, రంగసాయి తదితరులు చిత్రంలో ఉన్నారు.

అక్షరాలు గుప్పెడు
అణువులు పగిలిన చప్పుడు

**అణువుల్లాంటి**
**మినీకవితలకు**
**స్వాగతం**

పోస్టుకార్డుపై రాసి
మినీ కవితలు పంపాల్సిన చిరునామా :
**సింగంపల్లి అశోక్ కుమార్,**
305, ప్రగతి టవర్స్, వీరయ్య వీధి, మారుతి నగర్,
విజయవాడ..520 004. సెల్ : 9848504649